# 24

# ప్రవచనం

## మత్తయి 26:56ఎ; యోహాను 5:39

*"అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తలనోట ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను" (అపొస్తలుల కార్యములు 3:18).*

నమ్ముటకు ఇష్టపడని కొందరికి ప్రవచనమందు తక్కువ ఆసక్తిని కలిగియుందురు! *దానిని గురించి ఆలోచించు!* ప్రవచనం బైబిలు యొక్క నిష్కాపట్యతకు శక్తివంతమైన రుజువైయున్నది. దేవుడు తన వాగ్దానాలన్నిటిని నెరవేర్చాడు. పాత నిబంధన గ్రంథంలో యేసును గూర్చి 332 నెరవేర్చబడిన ప్రవచనములున్నాయని ఫ్లాయిడ్ హ్యామిల్టన్[1] పేర్కొన్నాడు. కొన్ని చాలా నిర్దిష్టమైనవి. వేరే ఏ మతము ప్రవచించబడిన స్థాపకుని మరియు రక్షకుని కలిగి ఉండలేదు!

ప్రవచించబడిన మెస్సీయ తానే అయ్యున్నాడని ప్రకటించుచు ప్రారంభించిన ఆయన బహిరంగ పరిచర్య ఆకస్మికంగా కలిగినది కాదు (యెషయా 61:1-3; లూకా 4:16-27). ఆయన ఏమి చెప్పాడో దానిని శ్రోతలు అపార్థము చేసుకొనలేదు. కోపముతో ఆయనను చంపుటకు ప్రయత్నించారు (లూకా 4:28-30). ఆయన స్వంత పట్టణములో ఆయన పరిచర్యను కూడా మనుష్యులు నిష్ఫలము చేసారు!

యేసు నెరవేర్చిన అనేక ప్రవచనములను ఆలోచించుము.[2] ఆయన అబ్రహాము సంతానము (ఆదికాండము 22:18; అపొస్తలుల కార్యములు 7:1-6; రోమీయులకు 4:13-25; గలతీయులకు 3:6-16), మోషేలాంటి ఒక ప్రవక్త (ద్వితీయోపదేశకాండము 18:15-22; అపొస్తలుల కార్యములు 3:22-26), మరియు దావీదు సంతానము (యోహాను 7:42; రోమీయులకు 1:3; 2 తిమోతి 2:8). ఆయన ఉపమానముల ద్వారా బోధించాడు (కీర్తనలు 78:2; మత్తయి 13:34, 35). ఆయన కన్యకకు జన్మించిన కుమారుడు (యెషయా 7:14; మత్తయి 1:23-25), ఒక గలిలయుడు (యెషయా 9:1, 2; మార్కు 14:70; లూకా 22:59), అన్యులకు వెలుగు (యెషయా 49:6; అపొస్తలుల కార్యములు 13:46, 47), ఒక వినయముగల రాజు (జెకర్యా 9:9; మత్తయి 21:1-8), అంకురము (యిర్మీయా 23:5; హెబ్రీయులకు 7:14), ఐగుప్తునుండి పిలువబడ్డాడు (హోషేయ 11:1; మత్తయి 2:15), మరియు ఒక నజరేయుడు (మత్తయి 2:23). జగత్తుపునాది వేయబడకముందు ఆయన రక్షకుడుగా నియమించబడ్డాడు (ఎఫెసీయులకు 1:3, 4; 3:9-11; 1 పేతురు 1:20).

వీటిలో కొన్ని ప్రవచనములు సాధారణంగా యివ్వబడ్డాయి. అయినప్పట

కిని ప్రత్యేకించి, సిలువ విషయమును గూర్చి అనేకమైన చిన్న చిన్న నిర్దిష్టమైన వివరాలున్నాయి: ఆయన మరణించు విధానము (కీర్తనలు 22:16; జెకర్యా 12:10; యోహాను 12:32), ఒక బహిరంగ మరణము (ద్వితీయోపదేశకాండము 21:22, 23; అపొస్తలులు కార్యములు 5:30; 10:39; 13:29; గలతీయులకు 3:13; 1 పేతురు 2:24). ముప్పై వెండి నాణెములకొరకు స్నేహితుని చేత అప్పగించబడును (కీర్తనలు 41:9; జెకర్యా 11:12; మత్తయి 26:14, 15; 27:3–10), ఆయనను దూషించువారి యెదుట మౌనము (కీర్తనలు 38:13; యెషయా 53:7; మత్తయి 26:59–63; మార్కు 14:55–61; 1 పేతురు 2:23, 24), దొంగల మధ్య ఉండుంట (యెషయా 53:12; మత్తయి 27:38; మార్కు 15:28; లూకా 23:39–43), మరియు చేతులు మరియు పాదముల పొడవబడును (కీర్తనలు 22:16; జెకర్యా 12:10; యోహాను 20:27). ఆయన బట్టల కొరకు చీటీలు వేయబడును (కీర్తనలు 22:18; మార్కు 15:24; యోహాను 19:23, 24), మరియు ఆయన ఎముకలలో ఒకటికూడా విరవబడదు (కీర్తనలు 34:20; యోహాను 19:36). త్రాగుటకు చేదు కలిపిన ద్రాక్షారసము ఆయనకు ఇవ్వబడును (కీర్తనలు 69:21; మత్తయి 27:34; యోహాను 19:28–30), దేవుని చేత విడవబడెను (కీర్తనలు 22:1; మత్తయి 27:46), ధనవంతునితో పాతిపెట్ట బడ్డాడు (యెషయా 53:9; మత్తయ 27:57–60), మరియు నిషేదించబడిన మూల రాయియాయెను (కీర్తనలు 118:22, 23; మత్తయి 21:42; అపొస్తలుల కార్యములు 4:11; రోమీయులకు 9:32, 33). గాడిద మీద వచ్చిన (జెకర్యా 9:9; మత్తయ 21:1–11) వినయముగల రాజును గూర్చి ఆయనే మనకు "ప్రభువును మరియు క్రీస్తు" అయ్యున్నాడని, పెంతెకొస్తు దినమున పేతురు ప్రకటించాడు (అపొస్తలుల కార్యములు 2:36).

మెస్సీయను గూర్చి పెద్ద సంఖ్యలో ప్రవచనములు చెప్పుటను బట్టి యెషయా "మెస్సీయ ప్రవక్తగా" పిలువబడ్డాడు. క్రొత్త నిబంధనలో యాభైకంటె ఎక్కువ సార్లు అతని యొక్క రచన పేర్కొనబడింది.[3] క్రీస్తుకు ఆరు వందల సంవత్సారాలకు ముందు, మెస్సీయ యొక్క చిత్రమును గూర్చిన వివరములిచ్చుటకు అతను దేవుని చేత ప్రేరేపించబడ్డాడు. యెషయా 53 పాత నిబంధనలో "అతి పరిశుద్ధమైనది"; "శ్రమపొందు సేవకుని కీర్తన." యూదులు రాజకీయ, సైనికపరమైన విజయాన్ని కోరుతున్నారు. శ్రమ పొందునటువంటి ఆలోచన, చనిపోయిన రక్షకుడు, వారి మనస్సులను దాటలేదు. వారితో దయగలిగి ఉండుడి. పరలోకపు దేవుడు సిలువ మ్రానుపై చనిపోవుచున్నాడని ఊహించుటకే బహు కష్టమైనది!

యెషయా 53లోని పద సమూహాలు క్రొత్త నిబంధనలో కనీసము ఆరు సార్లు తిరిగి చెప్పబడినవి![4] యెషయా 53లో చెప్పబడిన మనుష్యుడు యేసు అని ఉన్నత అధికారియైన ఐతియోపీయునితో ఫిలిప్పు చెప్పాడు (అపొస్తలుల కార్యములు 8:30–35).

యెషయా 53లోని క్రియాపదాలన్నీ భూతకాలములో ఉన్నవి. భవిష్యత్తు చరిత్రగా చెప్పబడినది. దేవుడు (యేసు) నిన్న, నేడు మరియు నిరంతరం ఏకరీతిగా ఉన్నాడు.

గతం, ప్రస్తుతం, మరియు భవిష్యత్తు అనేవి అన్ని వాస్తవంలో దేవునికి సమానమైనవి. దేవుని యొక్క ప్రవచనములన్ని నిజమైనవి గనుక అవి అన్ని జరిగిపోయిన కాలములో లిఖించబడినవి. ఆయనను గూర్చి చెప్పబడిన ప్రవచనములను యేసు నెరవేర్చాడు. తన యొక్క సొంత మరణము, సమాధి, మరియు పునరుత్థానమును గూర్చి ఆయన ప్రవచించాడు మరియు వివరముగా ఆ ప్రవచనములను నెరవేర్చాడు.[5] ఈ భూమి మీద క్రీస్తు యొక్క జీవితము మరియు మరణము అనేవి మిక్కిలి యథార్థమైనవి!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచనలు

[1]Floyd Hamilton, *The Basis of Christian Faith*, rev. and enl. (New York: Harper and Row, 1964), 160. [2]"కుమారుడైన దేవుడు" అనే పుస్తకంలో "తన జీవితంలో ప్రవచనం యొక్క నెరవేర్పైయున్నాడు" అనే హ్యూగో మెక్కార్డ్ గారి పాఠమును చూడు, *Truth for Today* (May 2000): 9-17. [3]Gleason L. Archer and Gregory Chirichigno, *Old Testament Quotations in the New Testament* (Chicago: Moody Press, 1983), 92-134. [4]Ibid., 120-24. [5]మత్తయి 16:21 (మరియు మార్కు 8:31; లూకా 9:22); 17:22, 23 (మరియు మార్కు 9:30–32; లూకా 9:43, 44); 20:17–19 (మరియు మార్కు 10:32–34; లూకా 18:31–33); లూకా 24:7, 44–46; యోహాను 13:19లను చూడు.